వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, ఫిబ్రవరి 6, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## TG అక్షరాలు ఉండాలన్నది నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష: సీఎం రేవంత్



**హైదరాబాద్:** తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు, వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్‌ను టీజీగా ప్రకటించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్'(ట్విటర్) వేదికగా స్పందించారు. "ఒక జాతి అస్తిత్వానికి చిరునామా భాష, సాంస్కృతిక వారసత్వమే. దాన్ని సమున్నతంగా నిలబెట్టాలనే సదుద్దేశంతోనే 'జయ జయహే తెలంగాణ'ను అధికారిక గీతంగా, సగటు రాష్ట్ర ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా, రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నంగా, వాహన రిజిస్ట్రేషన్లలో బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన అక్షరాలు ఉండాలన్నది నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. దాన్ని నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం" అని పేర్కొన్నారు.

# రేవంత్‌వి అబద్ధాలు

## కేఆర్ఎంబీపై ముఖ్యమంత్రిది వితండవాదం

### హరీశ్‌రావు మండిపాటు

### బోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తామని

### కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ చెప్పలేదని స్పష్టీకరణ

**హైదరాబాద్:** కృష్ణా ప్రాజెక్టులపై గత భారాస ప్రభుత్వాన్ని తప్పుపడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. "ఆదివారం ఉదయం పద్మ పురస్కార గ్రహీతలకు జరిగిన సన్మాన సభలో ప్రముఖుల సమక్షంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తాను ఇక వ్యక్తిగత దూషణలు చేయబోనని చెప్పారు. కానీ, కేసీఆర్‌పై చాలా నీచమైన పద్ధతిలో వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే అవగాహనారాహిత్యం, తొందరపాటుతో ఢిల్లీ చేతుల్లో పెట్టింది. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని తప్పులు చేస్తున్నారు. మితిమీరిన అహంకారం, అబద్ధాలు, అర్ధసత్యాలు, సంస్కారం లేని భాష, వితండవాదం తప్ప రేవంత్ మాటల్లో ఇంకేమీ కనిపించలేదు. అబద్ధాల పునాదులపై ప్రభుత్వాన్ని నడపాలనుకోవడం సరికాదు" అని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### నిజం కాకపోతే.. అప్పుడే స్పందించాలి కదా

"కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి 17న ఢిల్లీలో జలశక్తి భవన్‌లో కేఆర్ఎంబీ తొలి సమావేశం జరిగింది. 'నెల రోజుల్లోగా 15 ఔట్‌లెట్లను కేఆర్ఎంబీకి అప్పగించాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్లు ఎవరైనా డ్యామ్ మీదకు వెళ్లాలంటే.. కేఆర్ఎంబీ అనుమతి తీసుకోవాలి. రెండు రాష్ట్రాలు కేఆర్ఎంబీకి నిధులు విడుదల చేయాలి' అని ఆ సమావేశం మినిట్స్‌లో ఉంది. ఇది నిజం కాకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి కదా? ఈ నెల 19న నేను ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగా నిలదీస్తే.. అప్పుడు ప్రభుత్వంలో కదలిక వచ్చింది. కేఆర్ఎంబీ మినిట్స్ తప్పని, ప్రాజెక్టుల అప్పగింతకు తాము ఒప్పుకోలేదని చెప్పింది. కేఆర్ఎంబీ రెండో సమావేశం 2024 ఫిబ్రవరి 1న హైదరాబాద్‌లోనే జరిగింది. తెలంగాణ ఔట్‌లెట్లు ఇస్తే.. తామూ ఇవ్వడానికి సిద్ధమని ఆ సమావేశంలో ఏపీ చెప్పింది. తెలంగాణ ఈఎన్‌సీ మాత్రం.. పవర్‌హౌస్‌లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కావాలని పేర్కొన్నారు. ప్రాజెక్టుల ఔట్‌లెట్లు ఇవ్వబోమని చెప్ప లేదు. 'రెండు రాష్ట్రాలు సమ నిష్పత్తిలో ఉద్యోగులను కేటాయిం చాలి. వారి జీతభత్యాలను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలి' అని మిని ట్స్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ఒకవేళ తెలంగాణ ప్రభుత్వం ప్రాజె క్టులు అప్పగించింది నిజం కాకపోతే.. ఉద్యోగుల కేటాయింపు, వారి జీతభత్యాల అంశాలు ఎందుకు ప్రస్తావనకొస్తాయి? కేఆర్ ఎంబీ సమావేశం తర్వాత ఏపీ, తెలంగాణ ఈఎన్‌సీలు ఇద్దరూ ప్రాజెక్టులను అప్పగిస్తున్నామంటూ మీడియాతో స్పష్టంగా చెప్పారు.



### ఆ సమావేశానికి కేసీఆర్ హాజరు కానేలేదు

2022 మేలో జరిగిన కృష్ణా బోర్డు 16వ సమావే శంలో ఎజెండా 16.7 అంశం కింద ప్రాజెక్టులు అప్పగించడానికి అభ్యంతరం లేదని అప్పటి ప్రభు త్వం చెప్పిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వాస్తవానికి ఆ మినిట్స్‌లో 16.7 అంశం కింద.. 'ఆంధ్రప్రదేశ్ ఒప్పుకొంది కానీ.. శ్రీశైలంపై ఉన్న రెండు, సాగర్ మీద ఉన్న ఏడు కాంపొనెట్లను బదిలీ చేసే విషయంలో తెలంగాణ ఇంకా ఉత్తర్వులు ఇవ్వలేదు' అని ఉంది. 2023 మే 19న జరిగిన బోర్డు 17వ సమావేశంలో.. ప్రాజెక్టులు అప్పగిస్తామని అప్పటి తెలంగాణ ప్రభుత్వం పేర్కొందని రేవంత్ పేర్కొన్నారు. నిజానికి ప్రాజెక్టులను అప్పగించేది లేదని ప్రభుత్వం అప్పుడే స్పష్టం చేసింది. పైగా దీనిపై పూర్తిగా చర్చించడానికి అపెక్స్ సమావేశం నిర్వహించాలని కోరుతూ అప్పటి సీఎం కేసీఆర్ లేఖ కూడా రాశారు. 17వ సమావేశంలో కేసీఆర్ స్వయంగా సంత కాలు పెట్టారని రేవంత్ ఆరోపించారు. ఆ సమావేశానికి కేసీఆర్ హాజరు కానేలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు" అని తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల జీవోపై స్టే తెచ్చింది మేమే..

**" మేము 2005 జులై 4న మా మంత్రి పదవులకు రాజీనామా చేశాం. పోతిరెడ్డిపాడు జీవో 2005 సెప్టెంబరు 13న వచ్చింది. అప్పుడు మేము కాంగ్రెస్ ప్రభుత్వంలోనే లేము. పదవుల కోసం పెదవులు మూసుకున్న, పార్టీలు మారిన చరిత్ర మీది. మాతో పాటు కొట్లాడింది కాంగ్రెస్ నేత పి.జనార్దన్‌రెడ్డి ఒక్కరే. రాయలసీమ ఎత్తిపోతలపై ఏపీ ప్రభుత్వం జీవో ఇచ్చిన వారం రోజుల్లోనే అభ్యంతరం చెబుతూ.. కేంద్రానికి కేసీఆర్ లేఖ రాశారు. జీవోపై స్టే తీసుకొచ్చింది కూడా మేమే. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల.. నికర జలాలు కేటాయించకపోవడం వల్ల.. అప్పట్లో తెలంగాణకు బోర్డు 299 టీఎంసీలు కేటాయించింది. ఇది శాశ్వత కేటాయింపు కాదు. దీనిపై మేము పోరాడాం. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెడుతున్నప్పుడు.. అది ఆమోదం పొందాలనే దానిపై దృష్టి ఉంటుందా? బిల్లులో ఎక్కడో ఒకచోట చిన్న అంశంగా ఉన్న కేఆర్ఎంబీ అంశంపై ఉంటుందా? బిల్లును రూపొందించి.. ప్రవేశపెట్టిన కాంగ్రెస్‌కు బాధ్యత లేదా? మీరు సంస్కారం తప్పి నోరు జారినా.. మేము సంస్కారయుతంగానే మాట్లాడతామని" హరీశ్‌రావు అన్నారు.**

# హరీశ్‌వే అసత్యాలు

## బోర్డుకు ప్రాజెక్టుల్ని అప్పగించింది భారాస ప్రభుత్వమే..

### కాళేశ్వరంలో ఒక బ్యారేజీ కుంగింది..

### ఇంకొకటి కూలేందుకు సిద్ధంగా ఉంది

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్:** కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించింది భారాస ప్రభుత్వమేనని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చెబుతున్నవి పచ్చి అబద్ధాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 56 రోజుల్లో అప్పగింతకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదన రాలేదని.. అంగీకారం, సంతకాలు జరగలేదని, అందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు. "ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించేది లేదని ముఖ్యమంత్రితోపాటు నేనూ ఆదివారం స్పష్టంగా చెప్పాను. అయినా భారాస నాయకులు పదే పదే పాత ఆరోపణలు చేస్తున్నారు. కుట్రలు వాళ్లు చేసి.. కాంగ్రెస్‌పై నిందలు మోపేందుకు యత్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది నీళ్లలో సరైన వాటా కోసమైతే.. భారాస అధికారంలోకి రాగానే అన్యాయం జరిగింది. 2015లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణకు 551 టీఎంసీలు, ఏపీకి 260 టీఎంసీలు ఇవ్వాలని అప్పటి తెరాస ప్రభుత్వం డిమాండ్ చేయాల్సి ఉన్నా.. పట్టించుకోలేదు. అప్పటినుంచి 2019 వరకు ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల కోటాకు అంగీకరించి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారు. 2022 మేలో జరిగిన 16వ కేఆర్ఎంబీ సమావేశంలో ప్రాజెక్టుల స్వాధీనానికి భారాస ప్రభుత్వం అంగీకరించింది. 2023-24 బడ్జెట్‌లో డిమాండ్ నం.33 కింద అప్పగింత, నిర్వహణకు నిధులు కేటాయించారు. 2020లో జగన్, కేసీఆర్ మధ్య ఏకాంత చర్చలు జరిగిన కొద్దిరోజులకే.. రాయలసీమ ఎత్తిపోతలకు ఏపీ టెండర్లు పిలిచింది. దాన్ని అడ్డుకునే అవకాశం ఉన్నా అపెక్స్ సమావేశానికి కేసీఆర్ హాజరు కాకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు. రోజుకు 8 టీఎంసీల నీటిని తరలించే రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకోకపోగా.. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి రెండు టీఎంసీల కోసం గోదావరిపై కాళేశ్వరం కట్టారు. గ్రావిటీ ద్వారా వచ్చే కృష్ణా నీళ్లను వదులుకుని ఏటా రూ.10 వేల కోట్లు నిర్వహణకు చెల్లించే ఎత్తిపోతల నిర్మించారు. రూ.95 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ ఎత్తిపోతల్లో ఇప్పటికే ఒక బ్యారేజీ కుంగిపోయింది. మరొకటి కూలేందుకు సిద్ధంగా ఉంది. పాలమూరు ఎత్తిపోతల అంచనాలు పెంచి.. రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి.. ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. ఎస్సెల్బీసీ టన్నెల్‌ను పూర్తి చేయలేదు. గతేడాది నవంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలోనే సాగర్‌పైకి జగన్ ఏపీ పోలీసులను పంపించారు. తెలంగాణలో ఓటర్లను ప్రభావితం చేయాలనే కేసీఆర్, జగన్ కుట్రలో భాగమే అది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# విద్యుత్ డిమాండుకు రెక్కలు

### గత నెలతో పోలిస్తే 3 కోట్ల యూనిట్ల అదనపు వినియోగం

### కొనుగోళ్లకు రోజుకు రూ.30 కోట్ల వ్యయం



**హైదరాబాద్:** రాష్ట్రంలో కరెంటు వినియోగం, డిమాండు అనూహ్యంగా పెరుగుతుండడంతో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. ఈ ఏడాది జనవరి 2న రాష్ట్రంలో కరెంటు వినియోగం 22.86 కోట్ల యూనిట్లు కాగా.. సరిగ్గా నెల తరవాత ఫిబ్రవరి 2న 25.87 కోట్ల యూనిట్లకు చేరింది. నెలలోనే మూడు కోట్ల యూనిట్లకు పైగా వినియోగం పెరిగింది. ఈ క్రమంలో డిస్కంలు భారత ఇంధన ఎక్స్ఛేంజీ (ఐఈఎక్స్)లో రోజుకు రూ.30 కోట్ల వరకూ వెచ్చించి కరెంటు కొంటున్నాయి. ఒకరోజు ముందుగా ఎక్స్ఛేంజీలో సొమ్ము చెల్లిస్తేనే కరెంటు లభిస్తుంది. దీంతో ఏరోజుకారోజు నిధులు సర్దుబాటు చేయలేక డిస్కంలు తంటాలు పడుతున్నాయి. నిధుల కొరత ఏర్పడి.. 5వ తేదీ దాటినా విద్యుత్ ఇంజినీర్లకు జీతాలు చెల్లించలేదు. కిందిస్థాయిలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులైన ఆర్టిజన్లు, నిర్వహణ సిబ్బందికి మాత్రమే ఇచ్చాయి. వినియోగదారులు చెల్లించే కరెంటు ఛార్జీల సొమ్ము కోసం ఎదురుచూస్తున్నాయి.

### జెన్‌కో నుంచి 9 కోట్ల యూనిట్ల లోపే ఉత్పత్తి

ప్రస్తుతం రోజుకు దాదాపు 26 కోట్ల యూనిట్ల కరెంటు అవసరమవుతుండగా.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో)కు చెందిన సొంత విద్యుత్కేంద్రాల నుంచి 9 కోట్ల యూనిట్లలోపే కరెంటు వస్తోంది. ఈ విద్యుత్‌కు సకాలంలో నిధులు చెల్లించాల్సి ఉన్నా.. ప్రభుత్వం బకాయిలు పెడుతోంది. ఇక మిగిలిన 17 కోట్ల యూనిట్లను బయటి విద్యుత్కేంద్రాల నుంచే కొనాల్సి రావడంతో సొమ్ములు లేక కటకట ఏర్పడుతోంది. గతేడాది ఇదే సమయంలో రాష్ట్రంలోని జలవిద్యుదుత్పత్తి కేంద్రాల నుంచి రోజుకు 50 లక్షల యూనిట్ల మేర కరెంటు వచ్చేది. ఈ ఏడాది కృష్ణా నదిలో నీరు లేకపోవడంతో, అక్కడ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయింది. అంతమేర ఎక్స్ఛేంజీలో రోజూ కొనాల్సి వస్తోంది. ప్రస్తుత యాసంగి సీజన్‌లో దాదాపు అరకోటి ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో 37 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైంది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణంకన్నా అధికంగా ఉంటున్నందున రోజూ పంటకు నీరిచ్చేందుకు దాదాపు 27 లక్షల వ్యవసాయ బోర్లను రైతులు వినియోగిస్తున్నారు. దీంతో రోజువారీ విద్యుత్ వినియోగం ఆకాశాన్నంటుతోంది. సాధారణంగా ఏటా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ డిమాండు నమోదవుతుంది. రాష్ట్ర చరిత్రలో అత్యధిక రోజూవారీ వినియోగం 2023 మార్చి 31న 29.58 కోట్ల యూనిట్ల రికార్డు నమోదైంది. ఈ యాసంగిలో ఆ రికార్డు చెరిగిపోయి 30 కోట్ల యూనిట్లు దాటవచ్చని విద్యుత్ ఇంజినీర్ల అంచనా. ఆ స్థాయికి చేరితే కరెంటు కొనుగోలుకు రోజుకు రూ.50 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండు పెరుగుతున్నందున ఎక్స్ఛేంజీలో ఒక్కో యూనిట్ గరిష్ఠ విక్రయ ధర ఒక్కోసారి రూ.12కి చేరుతోంది. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి ఆదేశాలిచ్చినందున ఎంత ధర అయినా చెల్లించి కొనడానికి డిస్కంలు భారీగా సొమ్ము వెచ్చిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం నిధులు సమకూర్చకపోతే ఆర్థికంగా మరిన్ని ఇబ్బందులొస్తాయని డిస్కంలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే ప్రతి నెలా ఆదాయ, వ్యయాల మధ్య దాదాపు రూ.1300 కోట్ల లోటు ఉంటోందని సమాచారం.

# తెలంగాణ నుంచి పోటీ చేయండి

### సోనియాగాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

### పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టీకరణ

### రెండు గ్యారంటీలు అమలు చేయనున్నట్లు వెల్లడి

### అమలు చేస్తున్న పథకాలపై రాహుల్‌కు వివరణ

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీకి ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇప్పటికే పీసీసీ తీర్మానించిన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సోనియాను తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నందున రాష్ట్రం నుంచి పోటీ చేయాల్సిందిగా కోరుతున్నట్లు చెప్పారు. కాగా దీనిపై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని సోనియా.. రేవంత్‌కు చెప్పారు. సోమవారం ఢిల్లీలోని సోనియా అధికారిక నివాసం 10, జన్‌పథ్‌లో.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఆమెతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీల గురించి సోనియాగాంధీకి రేవంత్ వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15 లక్షలకు పెంపు అమలు చేస్తున్నామని తెలిపారు. తాజాగా రూ.500కే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచిత సరఫరా అమలుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

**బీసీ కులగణన చేపడుతున్నాం:** రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈ మేరకు ఇప్పటికే అన్ని రకాల సన్నాహాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వాటిపై పూర్తిస్థాయిలో కసరత్తు అనంతరం బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని వివరించారు.



**భారత్ న్యాయ్ యాత్రలో సీఎం:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. భట్టి, పొంగులేటితో కలిసి జార?ండ్ వెళ్లిన సీఎం రాజధాని రాంచీలో రాహుల్‌ను కలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేస్తున్న రెండు గ్యారంటీల గురించి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరును కూడా వివరించారు.

**రూ.1,800 కోట్ల గ్రాంటు విడుదలకు సహకరించండి:** కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావల్సిన రూ.1,800 కోట్ల గ్రాంటు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయనతో భేటీ అయిన రేవంత్.. హైదరాబాద్‌లో మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని కోరారు.

**ప్రపంచ బ్యాంకు ఎయిడ్ విడుదలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు అవసరమైన నిధులు ఇవ్వాలని, వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల్లో తమ ప్రభుత్వం తీసుకురానున్న సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని సీఎం కోరారు.**

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
మంగళవారం, ఫిబ్రవరి 6, 2024



## డ్రైనేజ్ పైపు లైన్ పనులకు శంకుస్థాపన

**ఉప్పల్ (వాయిస్ టుడే న్యూస్ -ఫిబ్రవరి 05):** ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ నగర్ కామన్ వద్ద డ్రైనేజ్ పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తను పనిచేస్తున్న అని ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బ్యాంక్‌ల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం పెద్దపీట : బిజెపి నేత గౌతమ్ రావు




**నల్లకుంట: 05-02 (వాయిస్ టూ డే):** బ్యాంకుల అభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం అంబర్ పేట నియోజకవర్గంలోని డి. డి కాలనీలోని యస్ (YES) బ్యాంకులో బ్యాంక్ లోగోను గౌతమ్ రావు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ 2014 వ సంవత్సరంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్యాంక్ లలో పని సమర్థవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. జన్ ధన్ ఖాతా యోజన ద్వారా ఎంతోమంది పేదవారికి జీరో అకౌంట్స్ తెరిపించడం జరిగిందని గౌతమ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పోరేటర్ అమృత, అంబర్ పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్, మరియు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృదే ద్యేయంగా ప్రతి అడుగులు వేస్తాం..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి ఫిబ్రవరి 5(వాయిస్ టుడే):** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ కుంట ను స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతమైన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ద్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కుంట లో చేపట్టాల్సిన సుందరి కారణ పనులను, చేపట్టిన పనులను ఇరిగేషన్ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,గఫుర్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, శశి, రవి, రాజా, సయ్యద్, రామచంద్ర, శ్రీను, సంగమేష్, సయ్యద్ గోవింద్, హరినాధ్ గౌడ్, ఎం.ఆర్.కె రెడ్డి, శంకర్, శ్రవణ్, భాను, శిరీష సత్తుర్, శ్రీదేవి, విజయ, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు..

## మహిళా సమాఖ్య సంఘాల రిసోర్స్ పర్సన్స్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం




**చందానగర్, ఫిబ్రవరి 5(వాయిస్ టుడే):** చందానగర్ సర్కిల్ పరిధిలోని మహిళా సమాఖ్య సంఘాల రిసోర్స్ పర్సన్స్ ప్రతినిధులు పలు సమస్యల పై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మహిళ సంఘాల ఆర్ పి సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని,మీ ప్రతి సమస్యను సత్వర పరిష్కారంకు కృషి చేస్తామని , మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల ఆర్ పి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసమే తమ కూతురుని హత్య చేశారు ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు



**జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 5 (వాయిస్ టుడే):** బోరబండ రాజ్ నగర్‌లోని గత అక్టోబర్ నెలలో ప్రభుత్వ ఉపాధ్యా యురాలినిగా పనిచేస్తున్న జ్యోతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భర్త, అత్త, మామ వేధింపులు భరించలేక తన ఇద్దరు చిన్నపిల్లలకు విషనిచ్చి తాను ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయిన ఘటనలో బోరబండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ హత్య ఉదాంతం వెనుక భర్త అత్త మామ వేధింపులే తమ కూతురు చావుకు కారణమని మృతురాలు బంధువులు ఆరోపిస్తు న్నారు. భర్త వింత ప్రవర్తన, మామ తనను గవర్నమెంట్ జాబ్ మానేయాలని ఒత్తిడి తేవడం వల్లనే ఆత్మహత్య చేసుకుందని వారిని కఠినంగా శిక్షించాలని జ్యోతి బంధువులు తెలిపారు. జ్యోతి ఆస్తుల పై కన్నువేసిన భర్త. ఈ విషయంపై తమకు న్యాయం జరగాలంటే ప్రజా భవన్ లో ఫిర్యాదు చేయడమే కాకుండా డిప్యూటీ సీఎంను, మానవ హక్కుల కమిషన్ కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇంత జరుగుతున్న పోలీసులు స్పందించడం లేదంటూ మీడియా ముందు వాపోయారు. పోలీసులు ఎలాగైనా కేసు పూర్వపరాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలంటే విన్నపం చేశారు. ..

## బస్తీ వాసుల నీటి సమస్యను స్పందించిన జంపన ప్రతాప్



**కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 (వాయిస్ టుడే ప్రతినిధి):** కంటోన్మెంట్ నియోజకవర్గం చిన్నతోకట్ట లో గత మూడు రోజుల నుండి మంచినీటి పైపులైన్లు డ్రైనేజీ వాటర్ రావడంతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు గమనించిన బస్తీ అధ్యక్షుడు జాజుల క్రాంతి వెంటనే కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి జంపన ప్రతాప్ కంటోన్మెంట్ బోర్డ్ అధికారులను అప్రమత్తం చేసి ఎక్కడ లోపం ఉందో గమనించి బస్తీ వాసులకు మంచినీరు వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు వెంటనే అధికారులు అప్రమత్తమై పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా కు నక్కలపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ బస్తివాసుల తరపున జంపన్న ప్రతాప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు జాజుల క్రాంతి, జాజుల సాయి, సీతారాం, కుమార్, హరి ప్రసాద్ హరికృష్ణ ,తదితరులు బస్తివాసులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిస్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా విద్యను అభ్యసించాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ విమానపురి కాలనీలోని “ది మాస్టర్ మైండ్ స్కూల్” రెండవ బ్లాక్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, అజీష్, కుంట వేణు, కస్తూరి బాల్ రాజ్, నార్ల కంటి శ్యామ్, బలరాం, సమ్మయ్య నేత, సిద్ధిక్, నదీమ్ రాయ్, స్కూల్ చైర్మన్ రాజు, డైరెక్టర్లు యాదగిరి, జగత్, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి: కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి: ఫిబ్రవరి 5(వాయిస్ టుడే):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట కు చెందిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులు సోమవారం శేరీ సతీష్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.స్వర్గీయ సీఎల్పీ నేత పి జనార్దన్ రెడ్డి హయాంలో మా బస్తీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ నాయకునిగా మీరు తిరిగి సేవలందిస్తారని ఆశిస్తూ మా అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలువెత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అమ్మవారి గుడికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ గ్రిల్ ఫెన్సింగ్, రెండు కమాన్ లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర జ్యోతి అసోసియేషన్ కమిటీ సభ్యులు పి కృష్ణ, కరకడాకయ్య, సాయి, కే నర్సింగరావు, జె సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డేటా సేకరణ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల నిర్వహణ కోసం: కలెక్టర్ శశాంక.



**రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం. ఫిబ్రవరి 5 (వాయిస్ టుడే):** సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ శంశాంక ఆధ్వర్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలు 2024లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఉద్యోగుల డేటా సేకరణపై కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ శాఖల, రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల విధుల నిర్వహాణ కోసం ఉద్యోగుల డేటాను అందించేటప్పుడు శ్రద్ధ వహించి పూర్తి సమాచారం పొందుపరిచాలని అన్నారు. 45 కాలమ్స్‌లో నోడల్ అధికారులు ఉద్యోగి యొక్క నెంబర్, హెచ్ఒడీలు/నోడల్ అధికారులు పార్ట్ నెంబర్, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలు తప్పని సరిగా డేటాలో పొందుపర్చాలని తెలియజేశారు. ఉద్యోగి నివాసం ఉంటున్న ఇంటి నెంబరు, వీధి/ కాలనీ పేరుతో ఏరియా పేరు పిన్ కోడ్ నంబర్ తో సహ పూర్తి నివాస చిరునామాను అందించాలన్నారు. ప్రస్తుతం ఉద్యోగి ఉంటున్న పని చేసే నియోజకవర్గం, ఉద్యోగి యొక్క స్థానిక జిల్లా, మండలం నియోజక వర్గానికి మాత్రమే సంబంధించినవి (సర్వీస్ రిజిస్టర్ ప్రకారం). అందించాలన్నారు. ప్రతి ఉద్యోగి 45 కాలములను తు.చ. తప్పకుండా పూరించడంతో జరుగబోయే ఎన్నికలకు ఏలాంటి ఆటంకం రాకుండా ఉంటుదన్నారు. ఈ సమావేశంలో ఆర్డివోలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల అధికారులు, బ్యాంకింగ్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు పంటలపై ఉదారంగా ఉండాలి

### రైతులకు రుణాలు ఇచ్చినందుకు సానుకూలంగా ఉండాలి: కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 5 (వాయిస్ టుడే)..** బ్యాం కర్లు పంటల ఆర్థిక స్థాయి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) నిర్ణయంలో ఉదా రంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. వివిధ పంటలకు ఆర్థిక స్థాయి నిర్ణయం( స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఉమ్మడి జిల్లాల బ్యాంకర్లు, ఎల్డిఎంలు, వ్యవసాయ, ఉద్యాన వన, మత్స, పశుసంవర్ధక, అను బంధ శాఖల అధికారులతో కలెక్టర్ శశాంక అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎక్కువగా ఇస్తే రైతులకు మేలు జరుగు తుందని అన్నారు. బ్యాంకులు ఇచ్చే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మొత్తాన్ని పెంచినట్లయితే ఎకరాకు వచ్చే రుణ సహాయం సైతం పెరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సాయం నిర్ణయంపై ఉదారంగా ఉండా లని, ఇదే విషయాన్ని రాష్ట్ర స్థాయికి ప్రతిపాదించాలని సూచించారు. ముఖ్యంగా అన్ని రకాల పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ సానుకూలంగా ఇచ్చేం దుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని



కోరారు. ఈ సమావే శంలో డిసిసిబి సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం, రంగారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అంజిల్ప, మత్స్యశాఖ అధికారి సుకిర్తి, వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, ఉమ్మడి జిల్లాల సెరి కల్చర్, ఉద్యాన శాఖల అధికా రులు, ఉమ్మడి జిల్లాల ఎల్డీ ఎంలు, నాబార్డ్ అధికారి, సంబంధిత అధికారులు రులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, ఫిబ్రవరి 6, 2024

# కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల వరుస స్పెషల్ డ్రైవ్ మరియు వాహన తనిఖీలు

**కరీంనగర్ ఫిబ్రవరి 05(వాయిస్ టుడే):** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు మరియు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ సోమవారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు ఈ డ్రైవ్ లో కిటికీ అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ కవర్ వాడుతున్న కార్లు వాహనాలపై దృష్టి పెట్టామ న్నారు అవి వాడే కార్లను గుర్తించి పట్టుకున్నామ న్నారు అప్పటికప్పుడు వాటిని తొలగించామన్నారు శాంతి భద్ర తల దృష్ట్యా వాహన యజమానులు కార్ల కిటికీ అద్దాలకు ఎటువంటి బ్లాక్ ఫిల్మ్ లు ఉంచరాదని ట్రాఫిక్ పోలీ



సులు సూచించారు ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 50 వాహనాలను ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో గుర్తించామ న్నారు పట్టుబడిన కార్లకు ఈ చలాన్ ద్వారా జరిమానా లు విధించామన్నారు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటి స్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరిం చాలని కోరారు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్ ఖరీముల్లాఖాన్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్ శనిగల శ్రీకాంత్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ 4వ డివిజన్‌లోని పార్క్ అభివృద్ధి కొరకు వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** ప్రగతినగర్ 4వ డివిజన్ లోని నందనవనం పార్క్ లో పెండింగ్ లో ఉన్న సమస్యలు గురించి, పార్క్ అభివృద్ధి కొరకు ఓపెన్ జిమ్మ్ ఎర్పాటు చేస్తే ప్రజలకు మంచి మేలు చేకూరుతుందని అందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె పి వివేకానంద ని కోరారు. ఎమ్మెల్యే వివేకానంద సానుకూలంగా స్పందించి ఎల్లప్పుడు అభివృద్ధికి ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కమీషనర్ రామక్రిష్ణ తో ఫోన్ లో మాట్లాడి పార్క్ అభివృద్ధి పనులు త్వరగా చేసేలా చర్యలు తీస్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ వెల్ఫేర్ టీం సురేంద్ర కుమార్ యాదవ్, సుబ్బు, శివ కుమార్, మహ్మద్, నవీన్ రావ్, యుగంధర్ రెడ్డి, వెంకట్ రావు, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## కార్మికుల కష్టసుఖాలు తెలిసినోడినని..



**రాజేందర్ నగర్, ఫిబ్రవరి 5 (వాయిస్ టుడే):** కార్మికుల సమస్యలను పరిష్క రించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు. శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు రవి,కే.రాజు,నరేందర్, ఆర్,రాజు,మహేందర్,లకు ప్రశంసా పత్రా లను కౌన్సిలర్, లక్ష్మి నారాయణ,కో-ఆప్షన్, సభ్యుడు మహమూద్ ముక్రం షా ఖాన్, మున్సిపల్ కమిషనర్ కే.ఫల్గుణ్ కుమార్,తో కలిసి చైర్మన్ కస్తూరి నరేం దర్ ముదిరాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## నూతన సిఐకి శుభాకాంక్షలు వెలువ



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 5(వాయిస్ టుడే):** నార్సింగి పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న హరి కృష్ణా రెడ్డికి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ గండిపేట్ మండల్ అధ్యక్షుడు కే.అశోక్ యాదవ్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ గండయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పొల్యూషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిస్తామని. ప్రజలకు ఉత్తమ పోలీసింగ్ సేవలను అందించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు కే.రాము, జల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**రాయికల్ ఫిబ్రవరి 05(వాయిస్ టుడే):** రాయికల్ మండలంలోని రాజ నగర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కల్వర్టు పూర్తిగా కోతకు గురి కావడం తో రాకపోకలకు ఇబ్బందిగా మారింది దాంతో స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అట్టి కల్వర్టు ను పరిశీలించి మరమ్మత్తు పనులు పనులు సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఆయనతోపాటు పంచాయతీరాజ్ డి ఇ మిలింద్, ఎఇ ప్రసాద్ ఉన్నారు.

## కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల వరుస స్పెషల్ డ్రైవ్ మరియు వాహన తనిఖీలు



**కరీంనగర్ ఫిబ్రవరి 05(వాయిస్ టుడే):** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు మరియు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ సోమవారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు ఈ డ్రైవ్ లో కిటికీ అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ కవర్ వాడుతున్న కార్లు వాహనాలపై దృష్టి పెట్టామన్నారు అవి వాడే కార్లను గుర్తించి పట్టుకున్నామన్నారు అప్పటికప్పుడు వాటిని తొలగించామన్నారు శాంతి భద్రతల దృష్ట్యా వాహన యజమానులు కార్ల కిటికీ అద్దాలకు ఎటువంటి బ్లాక్ ఫిల్మ్ లు ఉంచరాదని ట్రాఫిక్ పోలీసులు సూచించారు ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 50 వాహనాలను ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో గుర్తించామన్నారు పట్టుబడిన కార్లకు ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్ ఖరీముల్లాఖాన్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్ శనిగల శ్రీకాంత్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ ఆత్మహత్యలు వెనుక ఆటో డ్రైవర్లు...?

### భవ్య, వైష్ణవి ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు

- భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఇద్దరు టెన్త్ విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందే.
- వార్డెన్ శైలజకు ఓ ఆటో డ్రైవరుతో అక్రమ సంబంధం ...? ఆ విషయం భవ్య, వైష్ణవిలకు విషయం తెలిసిపోవడంతో వారిని వేధించిన వార్డెన్ శైలజ ...?
- మా మేడం శైలజ మంచిది ...?

ఆమెను ఒక్క మాట కూడా అనకండి అంటూ అనుమానపు సూసైడ్ లెటర్. ఈ క్రమంలో ఆ ఇద్దరిని హత్య చేసి ఫేక్ సూసైడ్ లెటర్ సృష్టించారని ఆరోపిస్తున్న తల్లితండ్రులు. భవ్య, వైష్ణవి మృతదేహాలపై పండ్లతో కొరికిన గాయాలు, వాతలు. లేడీస్ హాస్టల్‌లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు. హాస్టల్ గదిలో ఉరేసుకున్న టెన్త్ విద్యార్థినులు.


- భువనగిరి - ఎస్సీ బాలికల వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 10వ తరగతి చదువుతున్న భవ్య (15), వైష్ణవి (15),



వేధింపులకు గురి చేశారంటూ అదే హాస్టల్‌లో ఉంటున్న 7వ తరగతి విద్యార్థినులు హాస్టల్ వార్డెన్ శైలజకు ఫిర్యాదు చేశారు, హాస్టల్ వార్డెన్ మందలించడంతో, భవ్య, వైష్ణవిలు చున్నీలతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. సూసైడ్ నోట్‌లో "మా ఇద్దరినీ ఒకేచోట సమాధి చేయండి. మా ఆఖరి కోరిక ఇది" అంటూ భవ్య, వైష్ణవి రాశారు.

## నేటి నుంచి శ్రీశైలం, సాగర్‌లో ఎన్డీఎస్‌ఏ తనిఖీలు

**హైదరాబాద్:** శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నేతృత్వంలోని నిపుణుల బృందం తనిఖీ చేయనుంది. మంగళవారం నుంచి 8వ తేదీ వరకు శ్రీశైలం ప్రాజెక్టును, 13-15 తేదీల్లో నాగార్జునసాగర్‌ను ఎన్డీఎస్ఏ బృందం సందర్శించనుంది. గత నెల 9న కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలో తెలంగాణ, ఏపీతో సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టనుంది. ఎన్డీఎస్ఏ సభ్యుడు (డిజాస్టర్, రిసిలియన్స్) వివేక్ త్రిపాఠి నేతృత్వంలోని బృందం శ్రీశైలం ప్రాజెక్ట్‌ను, ఎన్డీఎస్ఏ సాంకేతిక సభ్యుడు రాకేశ్ కశ్యప్ నేతృత్వంలోని బృందం సాగర్ ప్రాజెక్టును తనిఖీ చేయనుంది. ఈ బృందంలో ఎన్డీఎస్ఏ నుంచి ముగ్గురు, సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ, ఏపీ, సీఎస్ఎంఆర్ఎస్, తెలంగాణ నుంచి చెరో అధికారి కలిపి మొత్తం ఎని మిది మంది సభ్యులు ఉండనున్నారు. శ్రీశైలం ప్రా జెక్టు నుంచి భారీగా వరద విడుదల చేస్తుండటంతో దిగువ భాగంలో 40 మీటర్లలోతు గుంత (ప్లజ్ పూల్) ఏర్పడింది. దిగువ భాగంలో రక్షణ చర్యలతోపాటు కాంక్రీట్



వాల్ నిర్మాణం, స్పిల్ వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుందని, దీనికి రూ. 800 కోట్లు అవసరమని కేఆర్ఎంబీ గతంలో అంచనా వేసింది. ఇక నాగార్జునసాగర్ స్పిల్‌వే ఓగీలో కాంక్రీట్ పనులు, సీపేజీ గుంతలకు మరమ్మతులు, కుడికాలువ హెడ్ రెగ్యులేటరీ గేట్లకు మరమ్మతులు, పూడికను బయటకు పంపే గేటు మార్పిడి వంటి పనులు చేయాల్సి ఉందని కేఆర్ఎంబీ ఇప్పటికే గుర్తించింది. ఇందుకు రూ. 20 వేల కోట్లు అవసరం కానున్నాయి. ఎన్డీఎస్ఏ బృందం తనిఖీల అనంతరం రెండు ప్రాజెక్టుల మరమ్మతులపై కేఆర్ఎంబీ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

## షాపూర్ నగర్ సాగర్ హోటల్, ఉషోదయ టవర్స్‌తో పాటు కుత్బుల్లాపూర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ సాగర్ హోటల్ వద్ద టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో ఆరు గ్యారెంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చి నేడు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అతివేగంగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ అధినేత కెసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసుల అరెస్టు చేసి ఠాణా కు తరలించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిషె శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, రవికుమార్, ఇస్మాయిల్, అశోక్, శశి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్‌లోని 1వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీలోని గాగిల్లాపూర్ 1వార్డులోని జగన్ వెంచర్ లో ఈరోజు రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు మరియు స్థానిక కౌన్సిలర్ కుంటి అరుణ నాగరాజు తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు మరియు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారత్ కుమార్, సీనియర్ నాయకులు మురళి యాదవ్, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మొర అశోక్, లక్ష్మణ, కోటేశ్వర్ రావు, గణేష్, జ్ఞానేశ్వర్, ఏ శ్రీనివాస్ గౌడ్, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## థ మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన భరత్ సింహ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి విమానపురి కాలనీ లో చైర్మన్ రాజు సింగాన్య ,డైరెక్టర్స్ యాదగిరి గౌడ్, జగత్ నూతన థ మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి నూతన స్కూల్ ని ప్రారంభించి స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఆనంద్, అజిష్ నాయర్, 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, నార్లకంటి ప్రతాప్, సాయిలు, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, అంజయ్య, సింహాద్రి, లక్ష్మి, అభిద్, శ్రవణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 05):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగనున్న స్వామి వారి 53వ బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అంకెనపల్లి వేణుగోపాల్ యాదవ్, ఈఓ కృష్ణమాచార్యులు, గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, అంజన్ గౌడ్, పంతులు రామ్ గోపాల చారి, ప్రవీణ్ గుప్తా, సమ్మయ్య యాదవ్, వెంకటేష్, పాపి రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, ఫిబ్రవరి 6, 2024

# కష్టపడి కాదు - ఇష్టపడి చదవండి

**ఉన్నత స్థాయిలో ఎదగాలని గోల్ పెట్టుకోండి**

**జగిత్యాల అరుణ హాస్పిటల్ పిల్లల వైద్యుడు: డా. ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి**

**కిక్ బాక్సింగ్ నేషనల్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి రూ.10 వేల విరాళం**



**బుగ్గారం:** చదువుకునే పిల్లలు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని, మానసిక ఆలోచనలు మాని ఉన్నత స్థాయిలో ఎదగడానికి గోల్ (లక్ష్యం) పెట్టుకోవాలని ప్రముఖ సామాజిక వేత్త, జగిత్యాల అరుణ హాస్పిటల్ పిల్లల వైద్యులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుగ్గారం మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థినీ - విద్యార్థులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పిల్లలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు పలు సూచనలు అందజేశారు. చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవడం, చెడు అలవాట్లు మానుట, మంచి అలవాట్లు నేర్చుకోవడం, చదువులో నాణ్యతమైన ఉత్తీర్ణత సాధించుట, శరీర పరిశుభ్రత, మంచి పోషకాలు లభించే ఆహారం, రక్త హీనత లోపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు - ఆహారం, జ్ఞాపక శక్తి పెంపొందించు కొనుట తదితర విషయాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు, గురువులకు పేరు తెచ్చేలా ఉన్నత స్థాయిలో ఎదగడానికి చేయాల్సిన కృషి, పట్టుదల, నైపుణ్యం కలిగి ఉండుట లాంటి ముఖ్యమైన అంశాలపై వివరించారు. పిల్లల పెంపకం, చదువులు, ఎదుగుదల కోసం తల్లిదండ్రులు పడే ఇబ్బందుల గూర్చి కండ్లకు కట్టినట్లు వివరించి అవగాహన కల్పించారు. బుగ్గారం జడ్పీ హై స్కూల్ నుండి కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నగునూరి హరీష్ అనే విద్యార్థికి డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి పది వేల రూపాయల నగదు బహుమతి అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పాఠశాల అధ్యాపక బృందం పక్షాన కూడా హరీష్ కు ఐదు వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు, విడిసి కోర్ కమిటి చైర్మన్ చుక్క గంగారెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మూల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సగౌడ్, శ్రీ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ నక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో జాబ్ మేళాకు అపూర్వ స్పందన



**కోదాడ/చిలుకూరు పిబ్రవరి 5 (వాయిస్ టుడే ప్రతినిధి):** మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు జర్మని దేశానికి చెందిన ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ యాడ్కో గ్రూప్ వారు సోమవారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ కు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించిందని కళాశాల సెక్రటరీ మధిర ప్రీతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు ఇంగ్లీషు బాషా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. డిజిటల్ విద్య కోసం కళాశాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. దానిని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. క్యాంపస్ ప్లేస్మెంట్లో సూర్యపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాకు చెందిన 20 కళాశాలలకు చెందిన డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు 600 మంది పాల్గొన్నట్లుగా తెలిపారు. వీరికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్స్ తదితర పద్ధతిలో 100 మంది విద్యార్థులును కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేసినట్లుగా తెలిపారు. వీరికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు,వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, కంపెనీ సీనియర్ కన్సల్టెంట్ రాఘవేంద్ర, టీపీఓ సాయి భార్గవ్, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ నబి. వివిధ విభాగాల అధిపతులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి..

**ఖమ్మం సిపి దిష్టి బొమ్మ దగ్ధం. కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.**



**సూర్యాపేట, ఫిబ్రవరి 5(వాయిస్ టుడే ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సోమవారం తెలంగాణా చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఖమ్మం సిపి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ మహాసభల సందర్భంగా వాల్ రైటింగ్ మరియు ప్రచారం చేస్తున్న పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్,సి వై. పుల్లయ్య తదితర 7 గురు కామ్రేడ్లను ఖమ్మం సిపి సునిల్ దత్ అక్రమంగా అరెస్ట్ చేసి, వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి,జైలు కు పంపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులను రౌడీలు గా ముద్ర వేయడం హేయమైన చర్య అన్నారు. ఈ విదంగా కేసులు పెట్టి ఖమ్మం సిపి తన ఆర్ఎస్ఎస్ భక్తి చాటుకుంటున్నడని అన్నారు. సిపి ఒక అధికారిగా కాక ఆర్ఎస్ఎస్, బిజెపి పక్షపాతిగా వ్యవహారిస్తున్నారని అన్నారు. గతంలో కూడా కామ్రేడ్ లింగన్న ఎన్కౌంటర్ లో ఈ అధికారి కీలక సూత్రదారి అన్నారు. ఇలాంటి అధికారుల ద్వారా ప్రభుత్వాలకు చెడ్డ పేరు వస్తుంది అన్నారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలుగ చేసుకొని సిపి ని సస్పెండ్ చేయించాలి అన్నారు. సీపీ సస్పెండ్ అయ్యేంత వరకు మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అరెస్ట్ చేసిన నాయకులపై పెట్టినా అక్రమ కేసులను ఎత్తివేసి, బేషరతుగా వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.మా పార్టీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సీపీ క్షమాపణ చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గావ్ చేలో అభియాన్

**నర్సంపేట(వాయిస్ టుడే):** ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డపల్లి నరసింహా రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరరావు, డా. వన్నాల వెంకటరమణ ,తిలోక్ డా., కంభంపాటి ప్రతాప్ డాక్టర్,, గోగుల రానా ప్రతాప్ హాజరు అయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గ్రామస్థాయిలో పథకాల ప్రజలకు వివరించి వారికి అందుతున్నాయా లేదా ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి అందుతున్నాయో లేదో తెలుసుకుని వారికి వివరించి ప్రతి బూతులో ఒక ప్రవాసి వెళ్లి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి మహిళలు, యువకులు, పేదలు, రైతులు, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు పెద్దిపీటతో అనేక సంక్షేమ ఫలాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు మరియు యువమోర్చా నాయకులు సీనియర్ నాయకులు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**కార్మిక రైతు సంఘాల పిలుపు**



**నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5:** ఈ నెల 16వ తేదీన జరుగు పారిశ్రామిక గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని దేశవ్యాప్తంగా ఇచ్చిన కార్మిక రైతు సంఘాల పిలుపు మేరకు తేదీ 6-2-2024 నా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక సంఘాల కార్యాలయంలో జిల్లా సన్నాహక సదస్సును ఉదయం 12 గంటలకు, ఉంటుందని,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని,జయప్రదం చేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక రైతు సంఘాలు తలపెట్టిన సమ్మెలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు కనీస వేతనాలు 26వేల రూపాయలు కనీస పెన్షన్ 10000 రూపాయలు అమలు చేయాలని కార్పొరేట్ పెట్టుబడుదారులకు దేశ సంపదను దోచిపెడుతున్న విధానాలను అరికట్టాలని ప్రజల జీవన ప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయని ఇటీవల కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గాలకు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వాలు 73 షెడ్యూల్డ్ జీవోలను సవరించి కనీస వేతనాలు ప్రకటించాలని ఇప్పుడు ప్రకటించిన జీవోలు కేవలం 2022 వి డి ఏ, అమలు చేయాలి కానీ వాటిని కనీస వేతనాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు గత ప్రభుత్వము లాగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి విధానాలు అనుసరిస్తే కార్మికులు రైతులు తీవ్రంగా ప్రతిఘటిస్తారని వాటిని ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి అన్నారు.

## అర్హులందరికీ లైసెన్సులు.. కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు,కేఎల్ఎన్ ప్రసాద్



**కోదాడ, ఫిబ్రవరి5 (వాయిస్ టుడే ప్రతినిధి):** కోదాడ నియోజకవర్గంలో అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేస్తా నని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. కోదాడ మండలం కొత్త అడ్లూరు గ్రామంలో 30 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్స్ కోసం టాపింగ్ టెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన కే ఎల్ ఎన్ మాట్లాడుతూ అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి , కోదాడ శాసన సభ్యురాలు ఎన్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో అందరికీ లైసెన్సులు ఇప్పిసామని కె.ఎల్ ఎన్ తెలిపారు. అదేవిధంగా గీత కార్మికులకు ఎక్స్గ్రేషియాను కూడా 10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెంచబోతున్నట్లు అతి త్వరలో సేఫ్టీ మోకులను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ కానిస్టేబుల్స్ వి.ఎన్ రావు, గౌడ సభ్యులు ఎరగాని వెంకటేష్ గౌడ్, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, పెదపోలు కొండలు, ఎరగాని నాగ శేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం..

## 7 పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ



**సూర్యాపేట, ఫిబ్రవరి 5(వాయిస్ టుడే ప్రతినిధి):** సోమవారం సూర్యాపేట ఎస్పి కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7 పిర్యాదులు వచ్చాయి. ఎస్పి పిర్యాదులు పరిశీలించి చర్యల నిమిత్తం అధికారులకు పంపించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా ఉన్నారు.

## చట్టసభలో బీసీ వాటా కోసం పాదయాత్ర



**తొర్రూర్ /పాలకుర్తి , ఫిబ్రవరి 5 వాయిస్ టుడే:** దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ ఉంది కానీ, రిజర్వేషన్ లేని సామాజిక వర్గం ఒక బీసీ లేనని, స్వతంత్రం సాధించి 75 సంవత్సరాలు కావస్తున్న పాలకులు బీసీ వర్గాలను మాత్రం అణచివేస్తున్నారని ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయి నరేందర్, వైస్ చైర్మన్ వెలుగు వనిత అన్నారు. విద్య, ఉద్యోగాలతో పాటుగా చట్టసభల్లో బీసీ జనాభా ప్రాతిపదికన వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్ర పాలకుర్తి చేరుకుంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ సమాజ హితం కోసం పాటుపడుతున్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు బీసీలను తొక్కి పెడుతున్నందునే ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో దేశవాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం నుండి పోరాడిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో చట్టసభల్లో బీసీల వాటా సాధిస్తామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు 33% రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించగా, అందులో బీసీ మహిళాల వాటా ఎంతో తేల్చాలని వారు డిమాండ్ చేశారు.మేము ఎంతో మా వాటా అంతా' అనే నినాదంతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

## డ్రైనేజ్ పైపు లైన్ పనులకు శంకుస్థాపన



**(వాయిస్ టుడే న్యూస్ -ఫిబ్రవరి 05 )ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ నగర్ కామన్ వద్ద డ్రైనేజ్ పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తను పనిచేస్తున్న అని ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, ఫిబ్రవరి 6, 2024

# జిల్లా బెస్ట్ కాన్సిరాం అవార్డు అందుకున్న కార్యకర్త గోరెంక గిరి





**మహబుబ్ నగర్ జిల్లా, వాయిస్ టుడే:** జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలం లోకిరెవు గ్రామానికి చెందిన యువకుడు అతనికి ఆదివారం రాత్రి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా నుండి బెస్ట్ కార్యకర్తగా కాన్సిరాం అవార్డు తీసుకున్న గోరెంక గిరి, రాంజీ గౌతమ్, జాతీయ కోఆర్డినేటర్ మెంబర్ అఫ్ పార్లమెంట్ రాజ్యసభ గొరెంక గిరి ని సన్మానించి సర్టిఫికెట్ ఆయన చేతుల మీదగా అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

# నెన్నెల మండలంలో కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 05 2024 (వాయిస్ టుడే):** తమ్మినవేని రాజేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై ప్రారంభించడం జరిగింది. ప్రారంభంలో మొదటి ఆటలో శాసనసభ్యులు గడ్డం వినోద్ కబడ్డీ ఆట ఆడి గ్రామస్తులందరినీ ఆనందింపజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, గొల్లపల్లి ఎంపీటీసీ బొమ్మన హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొమ్ము రాజన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ల గౌడ్, కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు...

# రైల్వే కాంట్రాక్టర్లకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 05 2024: (వాయిస్ టుడే)** తాండూర్ మండలంలోని తాండూర్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో భారీగా నీరు నిలువ ఉండడంతో కుంటను తలపిస్తున్నది అసలే గుంతలు ఆపై నీటిలో ఎక్కడ ఏ గుంత ఉందొ తెలియక ఈ దారి గుండా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సంబందిత అధికారులు కానీ కాంట్రాక్టర్ పట్టించుకొక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఎంపికైన విద్యార్థులకు సత్కారం....



**మక్తల్ ఫిబ్రవరి 05 వాయిస్ టుడే ప్రతినిధి:** ఈనెల 16 నుండి 18 వరకు గుజరాత్ రాష్టం అహ్మదాబాద్ జిల్లాలో జరిగే ఇంటర్ డిస్టిక్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఈనాడు లక్ష్య కోచింగ్ సెంటర్ గౌరవ అధ్యక్షులు గవినోళ్ల గోపాల్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్బంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలనుండి మక్తల్ పట్టణం నుండి ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో పాల్గొని పతకాలు సాదిస్తున్నారని.. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సైతం ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీవైఎస్ వో వెంకటేష్ మాట్లాడుతూ... గుజరాత్ రాష్టంలో జరిగే జాతీయ స్థాయి పోటీలో కూడా ప్రతిభ చూపి మఖ్తల్ పట్టణానికి, జిల్లాకి, రాష్టానికి పేరు తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మహాత్మా జ్యోతి రావు పూలె స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుగుణ, రాముల, కోచ్ జగదీశ్, రమణమ్మ, నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు..

# ఫలించిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కృషి

## రూ. 200 కోట్లతో వరంగల్ జిల్లాలో ఏర్పాటు కానున్న టెక్నికల్ సెంటర్ (హబ్)

**వరంగల్ 5 పిబ్రవరి, వాయిస్ టుడే ప్రతినిధి:** వరంగల్ నగర పురోభివృద్ధికి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదే కోవలో వరంగల్ జిల్లాలో టెక్నికల్ సెంటర్ ఏర్పాటుకు మంత్రి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 20 టెక్నికల్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించగా, అందులో ఒక టెక్నికల్ సెంటర్ (హబ్) వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయి పేటలో ఏర్పాటు కానుందనే వార్త వరంగల్ ప్రజలకు గొప్ప ఊరటను కలిగిస్తున్నది. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో మంత్రి సురేఖ పట్టుదలతో చేసిన ప్రయత్నాలతో వరంగల్ లో టెక్నికల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రిమండలి అంగీకారం తెలిపింది. ఈ టెక్నికల్ సెంటర్ భవన నిర్మాణం, ప్లాంట్, యంత్రాల కూర్పు మొదలైన వాటి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. వరంగల్ లో స్థాపించనున్న ఈ సెంటర్‌ను విశేషమైన సామర్థ్యంతో నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు అధునాతన సాంకేతికను సమకూర్చడం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల సృష్టి, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక, వ్యాపార సలహాలు అందించడం వంటి అంశాల్లో ఈ టెక్నికల్ సెంటర్ ప్రభావవంతమైన పాత్ర పోషించున్నది. పలు రకాల పరిశ్రమలకు అవసరమైన సేవలను అనుసరించి టెక్నికల్ సెంటర్ శిక్షణా కార్యక్రమాలను చేపడుతుంది. నిర్మాణ,



ఎలక్ట్రికల్, ఫౌండ్రీ, లెదర్, గ్లాస్, స్పోర్ట్స్ వంటి వివిధ రంగాలకు టెక్నికల్ సెంటర్లు సేవలను అందిస్తాయి. పట్టుదలతో వరంగల్ లో టెక్నికల్ సెంటర్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మంత్రి సురేఖను ప్రజలు మనసారా అభినందిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివి

## డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



**నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5:** కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టి లేనివని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని గాంధీ భవన్ లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి దివంగత పొద్దుటూరి నర్సారెడ్డి సంస్మరణ సభ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పిసిసి అధ్యక్షులుగా మంత్రిగా ప్రజలకు ఎంతో సేవచేసారని, నిర్మల్ నియోజకవర్గం ప్రజలు ముద్దుగా నరసన్న బాపు అని పిలిచే వారని గుర్తు చేశారు. ఆయన హయాంలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని అన్నారు. తన సొంత భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహానీయుడని కొనియాడారు. మన మధ్యల నరసారెడ్డి బాపు లేకున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు దుప్పట్ల పంపిణీ..




**మక్తల్ ఫిబ్రవరి 5 వాయిస్ టుడే ప్రతినిధి:** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సీనియర్ సభ్యులు రాజుల ఆశి రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బి అంబా దాస్ రావు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలను చేపడు తున్నామని అన్నారు. వివిధ సందర్భాలతో పాటు లయన్ సభ్యుల పుట్టినరోజులు, పెళ్లి రోజుల సంద ర్భాల్లోనూ ప్రత్యేక కార్యక్రమంలో చేపట్టడం అభినంద నీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు మహిపాల్ రెడ్డి, చారి, సుకన్య శేఖర్, రవికుమార్ గౌడ్, ఆడం శ్రీనివాస్, ఆడం సత్యనారాయణ, సిద్ద లింగయ్య, విక్రమ్ రెడ్డి, కొండ విజయకుమార్ పాల్గొన్నారు.

# యువ కేంద్ర కమిటీ నెంబర్‌గా సభావాత్ కుమార్ నాయక్ ఎన్నిక



**మహబూబ్ నగర్ జిల్లా:** బాల్ నగర్ మండలం పరిధిలో ఉన్న నామ్య తాండ గ్రామం చెందిన సభావాత్ కుమార్ నాయక్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్ర కమిటీ మెంబర్ గా సోమవారం మెహబూబ్ నగర్ జిల్లా ఎన్ వై కే కేంద్రం కార్యాలయంలో ఆఫీసర్ చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యువ కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆలయమునకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఐదు లక్షలు మంజూరు



**గంభీరావుపేట ఫిబ్రవరి 05 వాయిస్ టుడే ప్రతినిధి:** గంభీరావుపేట మండల పరిధిలోని ముచ్చర్ల తండాలో నిర్మిస్తున్నటువంటి సేవాలాల్ మహారాజ్ ఆలయము నకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గిరిజన కోటా నుండి ఐదు లక్షల రూపాయ లు మంజూరు చేసినందుకు తండా పెద్దలు గ్రామస్తులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు.
వచ్చే పార్లమెంటు ఎన్నికల లో తండావాసు లందరు కలిసి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భార తీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంట అశోక్ గ్రామ సర్పంచ్ రజిత అనిల్ , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు విగ్నేష్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రమేష్ బీజేవైఎం జిల్లా ఉపాధ్య క్షులు పరుశ గౌడ్ నాయకులు ప్రవీణ్ రాకేష్ దుర్గేష్ అశోక్ రాకేష్ రాజేష్ లింగం తండా పెద్దలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌కు ఎంపికైన సంజీవ్



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 05 2024 (వాయిస్ టుడే):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు రాసకొండ సంజీవు ఈనెల 7వ తేది నుంచి 11 వరకు వాకో ఇండియా 3వ ఓపెన్ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా రాసకొండ సంజీవుని తెలంగాణ కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు రామాంజనేయులు, జనరల్ కార్యదర్శి మణిపాల్, మంచిర్యాల కిక్ బాక్సింగ్ సభ్యులు అభినందించారు ఛాంపియన్ షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబర చాలని ఆకాంక్షించారు.

# యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు కృషిచేసిన యాదవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సర్వ బాబు యాదవ్,యాదవ కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న బి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5:** నిర్మల్ జిల్లా లోని గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ రూరల్ మండలం తల్వేద గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో బీజేపి కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చి నరేంద్రమోడీ కి బహుమతి ఇవాలని తెలిపారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమంను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బిజెపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ఎలక్ట్రిక్ వాహన షో రూమ్ ప్రారంభించిన ఎమ్మేల్యే



**నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5:** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎంజీఆర్ ఫ్లై బోల్ట్ ఎలక్ట్రిక్ వాహన షో రూమ్ ను బీజేపీ ఎమ్మేల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ వాహనాలతో ఇందనం ఆదా అవుతుందని కాలుష్యం సైతం తగ్గుతుందని అన్నారు. భవిష్యత్తు ఎలక్ట్రిక్ వాహనాలను దృష్టిలో ఉంచుకుని ఫ్లై బోల్ట్ వాహన షోరూమ్ ను ప్రారంభించిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, ఫిబ్రవరి 6, 2024

# ఘనంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**ధర్మపురి : ఫిబ్రవరి 05 (వాయిస్ టుడే):** సీనియర్ జర్నలిస్ట్ గుంటపల్లి స్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ టైమ్స్ జన సైన్యం దిన పత్రిక సంయుక్తంగా నిర్వహించిన బతుకమ్మ 2023 పోటీ లలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి బతుకమ్మ పోటీ లలో భాగంగా జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు రంగ స్వప్న - శ్రీనివాస్ పాల్గొని కరీంనగర్ జిల్లాలోని పట్టణ కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం యందు ఆదివారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వారి ఇంటర్మీడియట్ గురువు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఉట్కూరి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమంతో పాటు బతుకమ్మ అవార్డు జ్ఞాపిక ప్రశాంస పత్రం వారికీ ఘనంగా అందజేశారు. ఇదే సమావేశం యందు మలి దశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తమ ప్రాణాలు సైతం



లెక్క చేయకుండా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను ఇట్టి కార్యక్రమానికి ఘనంగా ఆహ్వానించారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలం లోని స్థానిక నేరెళ్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జైషెట్టి రాకేష్ తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా క్రియశిలకంగా వ్యవహరించినందుకు ఆయనను గుర్తించి కరీంనగర్ మునిసిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమంతో పాటు తెలంగాణ ఉద్యమ అవార్డు జ్ఞాపిక ప్రశాంస పత్రం వారికీ ఘనంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, కరీంనగర్ పార్లమెంట్ లోకసభ సభ్యుడు బండి సంజయ్, కరీంనగర్ పార్లమెంట్ మాజీ లోకసభ సభ్యుడు భోయిన్ పల్లి వినోద్ కుమార్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఉట్కూరి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మునిసిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కరీంనగర్ టైమ్స్ జన సైన్యం దిన పత్రిక అధినేత సీనియర్ ఎడిటర్ గుంటపల్లి స్వామి లతో పాటు, వివిధ విభాగ లలో బహుమతి అందుకున్న మహిళ అభ్యర్థులు, ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల జర్నలిస్ట్ మిత్రులు, సీనియర్ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం యంత్రాలను ఎఫ్‌ఎల్‌సి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంకల తెలిపారు

**(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి5):** పారదర్శకంగా ఈ.వి.ఎం. యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, అలాగే లక్ష్మీ దేవిపల్లి మండలంలోని రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఈవిఎం, వి.వి ఫ్యాట్ గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుండి 15 వ తేదీ వరకు వివిద రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ, సి సి కెమెరాల మధ్య ఎఫ్ ఎల్.సి ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ.వి.ఎం. యంత్రాలను ఎఫ్.ఎల్.సి(ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం మన జిల్లాకు 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు, 1683 వి.వి.ప్యాట్ యంత్రాలు కేటాయించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఈవిఎం పనితీరు ప్రక్రియను పరిశీలించడానికి మొదటి దశ పరిశీలన అత్యంత ముఖ్యమని చెప్పారు. పని తీరు పరిశీలించడం జరుగుతుందని, ఈ.వి.ఎం ఎఫ్.ఎల్.సి



నిర్వహణపై ముందస్తుగా అన్ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలకు సమాచారం అందించి ఆహ్వానించినట్లు కలెక్టర్ తెలిపారు. నేటి నుండి ఫిబ్రవరి 15 తేదీ వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ.వి.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ.వీ.ఎం యంత్రాల వినియోగంపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్‌లో వచ్చిన ఓట్లు వి.వి పాట్ స్లిప్పులతో పరిశీలిస్తామని అన్నారు. ఎక్కడైనా లోపాలుంటే అలాంటి ఈ వి ఎంలు ఎన్నికల సంగ మార్గదర్శకాల మేరకు వాపసు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు వివి ఫ్యాట్, ఈ వి ఎం గోదాములో ఈ.వి.ఎం యంత్రాలను, గోదాం సీల్, సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, ఈ.సి.ఐ.ఎల్.ఇంజనీర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు , ఎలక్షన్ సిబ్బంది నవీన్, అశోక్, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో వీగిన అవిశ్వాసం

**మున్సిపాలిటీలో కోరం లేని ఫలితం**
**ఓ కౌన్సిలర్‌ను హైదరాబాద్ తరలించిన కాంగ్రెస్ శ్రేణులు**
**గోడ దూకి పారిపోయిన మరో కౌన్సిలర్**

**ఇల్లెందు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై కొందరు కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాసం వీగిపోయింది. సమావేశానికి తగిన కోరం లేనందున అవిశ్వాసం వీగిపోయినట్టుగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కొత్తగూడెం ఆర్డీఓ శిరీష ప్రకటించారు. కౌన్సిలర్ల అవిశ్వాసం నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఈవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొత్తం 24 మంది కౌన్సిలర్లకు గాను కోరం సరిపోవాలంటే 17 మంది హాజరు కావాల్సి ఉంది. అయితే సమావేశ సమయానికి ఇద్దరు తక్కువగా 15 మంది మాత్రమే హాజరయ్యారు. దీంతో కొంత సమయం ఇస్తూ సమావేశం వాయిదా వేశారు. తర్వాత 12 గంటలకు మరోమారు సమావేశపర్చగా అప్పటికీ 15 మంది మాత్రమే ఉండడంతో కోరం లేదని ఈవో ప్రకటించారు.17 మంది రాత్రికే చేరుకున్నా..: అవిశ్వాస పరీక్ష నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న పెన్షనర్ భవన్ లోకి ఆదివారం రాత్రికే 17 మంది కౌన్సిలర్లు చేరుకున్నారు. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో వారంతా మున్సిపల్ కార్యాలయంలోకి పరుగులు తీశారు. అయితే మున్సిపల్ కార్యాలయం ఎదుట వేచి ఉన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,



మాజీ ఎమ్మెల్యే హరిప్రియ వారిని గమనించారు. కొక్కు నాగేశ్వరరావు అనే కౌన్సిలర్‌ను కాంగ్రెస్ శ్రేణులు ఎత్తుకుని ఎదురుగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలోకి వెళ్లి, వెనుక నుంచి రోడ్డుపైకి తీసుకెళ్లి అప్పటికే సిద్ధంగా ఉంచిన ఓ కారులో హైదరాబాద్‌కు తరలించారు. ఇదే క్రమంలో పెన్షనర్ భవన్‌లో దాక్కుని ఉన్న సీపీఐ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ బయటకు రాగానే కాంగ్రెస్, దాని మిత్రపక్ష సీపీఐ శ్రేణులు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. కానీ పోలీసులు అడ్డుకుని విడిపించారు. అయితే అప్పటికే మున్సిపాలిటీలో తమ సభ్యుడి కోసం కాచుకుని కూర్చున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా రవీందర్‌తో మాట్లాడటంతో ఆయన కార్యాలయం వెనుక గోడ దూకి పారిపోయారు. ఇలా ఇద్దరు సభ్యులు తక్కువ కావడంతో కోరం చాలక అవిశ్వాసం వీగిపోయింది. ఈ నేపథ్యంలో పోలీసులతో బీఆర్ఎస్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితరులు వాగ్వాదానికి దిగారు. గంట పాటు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, చైర్మన్ వెంకటేశ్వరావుపై ఫిర్యాదు చేశారు.

**కోరం కనకయ్యపై కేసు నమోదు:** తన భర్తను కిడ్నాప్ చేశారంటూ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు సతీమణి వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు 17 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. ఎంపీపీ నాగరత్నమ్మ, ఆమె భర్త జానీ తదితరులపై కేసు నమోదైందని వివరించారు.

# రేషన్‌కార్డే ప్రామాణికం! లేకపోతే నో

**200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కు గ్యాస్ సిలిండర్ అమలుపై సర్కార్ కసరత్తు**
**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే రెండు గ్యారంటీల అమలు ప్రక్రియ షురూ**
**ఇప్పటికే సంబంధిత సన్నాహాలు మొదలెట్టిన విద్యుత్, పౌరసరఫరాల శాఖలు**
**నేటి నుంచే వినియోగదారుల నుంచి అర్హత వివరాల సేకరణ.. రేషన్‌కార్డు లేకపోతే నో**

**హైదరాబాద్:** ఆరు గ్యారంటీలలో భాగంగా ఈ నెలలోనే అమలు చేయాలని భావిస్తున్న మరో రెండు గ్యారంటీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. 8వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లోనే రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (గృహజ్యోతి) హామీల అమలు ప్రక్రియ ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించిన సంగతి తెలిసిందే. కాగా ఈ రెండు హామీలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికకు రేషన్‌కార్డు (ఆహార భద్రతా కార్డు)నే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందుకోసం సంబంధిత అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సన్నాహాలు కూడా ప్రారంభించింది. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌కు సంబంధించి విద్యుత్ శాఖ, రూ 500కు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ప్రక్రియపై పౌరసరఫరాల శాఖ విధి విధానాలు రూపొందిస్తున్నాయి. ఇప్పటికే ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు అందినప్పటికీ, నేరుగా వినియోగదారుల నుంచి అర్హతకు సంబంధించిన పత్రాలు తీసుకోవాలని ఆయా శాఖలు భావిస్తున్నాయి. దీనికి సంబంధించిన ప్రక్రియను మంగళవారం ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.

**కోత తప్పదా?:** రాష్ట్రంలో 1.28 కోట్ల డొమెస్టిక్ (గృహ వినియోగ) గ్యాస్ కనెక్షన్లు ఉండగా, 1.23 కోట్ల గృహావసర విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీరిలో ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు ప్రస్తుతం రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ) కింద జారీ అయిన ఆహార భద్రతా కార్డులు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆహార భద్రతా కార్డులు కలిపి 90,14,263 రేషన్‌కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం వీరందరికీ రెండు గ్యారంటీలను అమలు చేయాల్సి వస్తే ఎలాంటి అభ్యంతరాలు, నిబంధనలు లేకుండా అమలు చేయాలి. కానీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కుటుంబాలనే అర్హులుగా పరిగణించాలని భావిస్తే మాత్రం గణనీయంగా కోత తప్పదని ఓ అధికారి తెలిపారు.

# హస్తం గూటికి మన్నే జీవన్ రెడ్డి



**మహబూబ్ నగర్:** జిల్లాలోబీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగలబోతుంది. మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి సోదరుని కుమారుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నే జీవన్ రెడ్డి గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలతో పలుమార్లు భేటీ అయ్యారు. ఇదే తరుణంలో బీఆర్ఎస్ ఎంపీ టికెట్లను తిరిగి మన్నే శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చే ఆలోచనలు చేస్తున్న నేపథ్యంలో.. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. హన్వాడ నూతన ఎస్సై గా కానుగుల వెంకటేష్ బాధ్యతల స్వీకరణ ఈ మేరకు ఆయన సోమవారం కొంతమంది తన అనుచరులతో కలిసి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. మంగళవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ విషయమై జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న విషయము నిజమేనని ధృవీకరించారు. మంగళవారం ఒక్కడినే పార్టీలో చేరుతాను అని. త్వరలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభలో మా శ్రేయోభిలాషులు, మిత్రులు, పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతారు అని జీవన్ రెడ్డి తెలిపారు

## ఎన్‌డిపిఎస్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నార్కోటిక్ డ్రగ్స్ పట్టివేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5 (వాయిస్ టుడే):** కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవీందర్ రాజు ఆదేశాల మేరకు 1 జనవరి 2024 నుండి జరిపిన ఎన్ డి పి ఎస్ స్పెషల్ రైడ్స్ లో భాగంగా నార్కోటిక్ డ్రగ్స్ కి సంబందించి కామారెడ్డి స్టేషన్ హౌస్ ఆఫీస్ పరిధి లో 03 కేస్ లు నమోదు చేయడం జరిగిందని. వారి నుండి 1.7 కిలోల అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం ను సీజ్ చేసి ముగ్గురి నిందితులను రిమాండ్ కి పంపించడం జరిగిందని తెలిపారు. అలాగే ఇటీవల కాలంలో పెరుగుతున్న గంజాయి వాడకం ను అరికట్టడానికి కామారెడ్డి ఎక్సైజ్ సిబ్బంది శివారు ప్రాంతాల్లో పాడుబడ్డ భవంతుల వద్ద నిఘా వేసినట్లు ఎటువంటి మత్తు పదార్థాలు అయినా వాడిన రవాణా చేసిన కఠిన చర్యలు ఉంటాయని కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నేతల జోలికొస్తే సహించేదే లేదు: మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య



**వాయిస్ టుడే మెహబూబ్ నగర్ జిల్లా:** జడ్చర్ల నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసినటువంటి అనుచితమైన వాక్యాల పై నవాబ్ పేట పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల పిర్యాదు. మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ ఎక్స్ ఎమ్మెల్యే బాల్కా సుమన్ కాంగ్రెస్ నాయకుల పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై సోమవారం మంచిర్యాల పార్లమెంట్ సమావేశంలో మాటా ్లడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెప్పుతో కొడతానంటూ పాగల్ గాడు అని అనుచితమైన వాక్యాలు చేస్తూ దురుసుగా మాట్లడం వారిపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నవాబ్ పేట పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తాగునీటి కష్టాలకు కారణం కేసీఆరే..

**కేసీఆర్ కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి తాకట్టు పెట్టారు**
**పైగా ఉల్టా కాంగ్రెస్ సర్కారుపై ఆరోపణలు చేస్తున్నారు**
**ఆయన మా జిల్లాకు ఎలా వస్తారో చూస్తాం**
**బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతేనని ఆరోపణ**

**నల్లగొండ:** "మాజీ సీఎం కేసీఆర్ కృష్ణా ప్రాజెక్టులను బీజేపీకి తాకట్టు పెట్టారు. పైగా రేవంత్‌రెడ్డే కేంద్రానికి అప్పగించారని ఉల్టా మాట్లాడుతున్నారు. దీనిపై నల్లగొండలో సభ పెడతామంటున్నారు. కేసీఆర్ నల్లగొండకు ఎలా వస్తారో చూస్తాం. కేసీఆర్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలి. లేకుంటే ఆయన మిలటరీని పెట్టుకుని వచ్చినా నల్లగొండ ప్రజలు తరిమికొడతారు" అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం సొరంగమార్గం), డిండి లిఫ్ట్, లోలెవెల్ కెనాల్ ప్రాజెక్టులను పక్కనబెట్టి దక్షిణ తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేశారని వెంకట్‌రెడ్డి ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఎస్ఎల్‌బీసీ మంజూరు చేస్తే.. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని.. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగు, తాగునీటి ఎద్దడి ఏర్పడిందని మండిపడ్డారు. తన బిడ్డ కవిత లిక్కర్ కేసులో జైలుకు పోకుండా ఉండేందుకు కేసీఆర్ బీజేపీకి తలొగ్గి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించారని వ్యాఖ్యానించారు. ఏపీ సీఎం వైఎస్ జగన్‌తో కుమ్మక్కై ఏపీ రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు సహకరించి తెలంగాణకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.

**కేసీఆర్ పారిపోయేలా ఉన్నారు!:** కమీషన్ల కోసం చేసిన ప్రాజెక్టుల వల్లే జార?ండ్ ముఖ్యమంత్రి అరెస్టు అయ్యారని.. కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేస్తారంటున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. తాను జైలుకు పోవాల్సి వస్తుందనే భయంతోనే కేంద్రం ఏం చెబితే కేసీఆర్ అది చేశారని ఆరోపించారు. "పులి వస్తోందని హరీశ్‌రావు అంటున్నారు. పులి లేదు, గిలి లేదు. మూటాముల్లె సర్దుకుని పోవాల్సిందే. కేసీఆర్ ఓడిపోయినా ప్రైవేటు స్పెషల్ ఫ్లైట్‌ను ఇంకా ఎందుకు రద్దు చేసుకోలేదు? కవిత లిక్కర్ కేసు సమయంలో అద్దెకు తీసుకుని, మాజీ సీఎం అయినా దాన్ని అలానే ఉంచారంటే ఏ రాత్రి అయినా అరెస్టు చేస్తామంటే.. ఠక్కున ఫ్యామిలీ అంతా పారిపోయేందుకు స్పెషల్ ఫ్లైట్‌ను సిద్ధంగా ఉంచుకున్నారు. దుబాయ్ వెళ్లిపోతే ఎవరూ అరెస్టు చేయరనేది వారి ఉద్దేశం.." అని వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.